రోడ్లపై వాహనాలను నిలపొద్దు

• ట్రాఫిక్ ఏసీపీ నారాయణ



నగరంలో ఫుట్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన దుకాణాల వ్యాపారులతో మాట్లాడుతున్న ట్రాఫిక్ పోలీసులు

ఖలీల్‌వాడి: నగరంలో రోడ్లపై వాహనాలను నిలపడంతో ఇతర వాహనాదారులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని, వాహనాలను రోడ్లపై నిలపొద్దని ట్రాఫిక్ ఏసీపీ నారాయణ అన్నారు. నగరంలోని తిలక్‌గార్డెన్ నుంచి బస్టాండ్ వరకు దుకాణాల ఎదుట నిలిచిన వాహనాలను శుక్రవారం ఆయన తొలిగించారు. ఈసందర్భంగా ట్రాఫిక్ ఏసీపీ మాట్లాడుతూ.. ఫుట్‌పాత్‌లపై షాపులను ఏర్పాటు చేసుకోవడంతో రోడ్లపై వాహనాలను నిలుపుతున్నారని, దీంతో ప్రమాదాలు సంభవిస్తున్నట్లు పేర్కొన్నారు. షాపు యాజమానులు ఫుట్‌పాత్‌లపైకి రావద్దని షాపు ముందు వాహనాలను నిలుపుకునేలా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రోడ్లపై పశువులు ఉంటున్నాయని మున్సిపల్ కమిషనర్‌కు లేఖ రాసినట్లు చెప్పారు. రోడ్లపై ఉన్న పలు బైక్‌లను ట్రాఫిక్ పోలీస్ వాహనంలో తరలించారు. పలు వాహనాలకు జరిమానాలు విధించారు. ట్రాఫిక్ ఎస్సైలు చంద్రశేఖర్, సుమన్, ట్రాఫిక్ పోలీసులు ఉన్నారు.

ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి



మాట్లాడుతున్న మేయర్ దండు నీతూకిరణ్

నిజామాబాద్‌నాగారం: ప్రజలు ప్లాస్టిక్ వాడకంను తగ్గించాలని మేయర్ దండు నీతూకిరణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని న్యాల్‌కల్‌రోడ్‌లోగల పట్టణ నిరాశ్రయుల భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మేయర్ పాల్గొని, మాట్లాడారు. ప్రతి ఇంటిలో మహిళలు ముందుగా ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాల గురించి అవగాహన పెంచుకోవాలన్నారు. మెప్మా ఆధ్వర్యంలో మహిళ మండలి సభ్యులు ప్లాస్టిక్‌కు బదులుగా ప్రత్యామ్నాయంగా స్టీల్ కప్పులు, ప్లేట్లు, గ్లాసులు, వాడాలన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యక్రమాల్లో వీటిని ఉపయోగించేలా ప్రోత్సహించాలన్నారు. మున్సిపల్ కార్యదర్శి శ్రీపాద, ప్రాజెక్టు అధికారి రమేష్, మెప్మా డీఎంసీ మాధురి, పీఆర్‌పీ శోభారాణి పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీదే విజయం



ప్రజలతో మాట్లాడుతున్న నగేష్‌రెడ్డి

నిజామాబాద్ రూరల్: తెలంగాణలో వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్, టీపీసీసీ ప్రధాన కార్యధర్శి కాటిపల్లి నగేష్‌రెడ్డి అన్నారు. గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఆయన రూరల్ మండలంలోని రాంనగర్, శ్రీనగర్, శాస్త్రినగర్ గ్రామాల్లో పార్టీ గ్యారంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రజల్లో బీఆర్‌ఎస్ పార్టీపై వ్యతిరేకత కనబతుందన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో బీఆర్‌ఎస్, బీజేపీలు చేసిందేమి లేదన్నారు. నాయకులు ఎల్లయ్య, యాదగిరి, మల్లేష్, తాహిద్, ఖలీం, సన్ని, రాజు, పెంచల్‌రెడ్డి, రాజరెడ్డి, మస్తాన్‌రావ్ పాల్గొన్నారు.

మేఘన దంత వైద్య కళాశాలకు న్యాక్ గుర్తింపు



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ ప్రతాప్ కుమార్

నిజామాబాద్‌రూరల్: రూరల్ మండలంలోని మల్లారం శివారులో ఉన్న మేఘన దంత వైద్య కళాశాలకు 2022–2023 సంవత్సరనికి గాను న్యాక్(ఎన్‌ఏసీ) పురస్కారం లభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రతాప్‌కుమార్ తెలిపారు. కళాశాలలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆగస్టులో మేఘన దంత వైద్య కళాశాల పరిశీలన జరుగగా, సెప్టెంబర్ 7న కళాశాలకు న్యాక్ (ఏ)గ్రేడ్ పురస్కారాన్ని అందించినట్లు వివరించారు. రాష్ట్రంలో 14 దంత కళాశాలల్లో (ఎ) గ్రేడ్ సాధించిన మేఘన దంత వైద్య కళాశాల రెండోస్థానంలో నిలిచిందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ కల్యాన్ చక్రవర్తి, డాక్టర్లు వెంగళరావు, అమర్‌నాథ్, సాంబశివరావు అను, సుష్మ, శోభ పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత



నిజామాబాద్‌నాగారం: చిన్నారి శస్త్ర చికిత్సకు అవసరమైన సహాయాన్ని అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్తా శుక్రవారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు. నగరంలోని పూసలగల్లీకి చెందిన గుమ్ముల నరేష్–పద్మ దంపతుల కుమార్తె అన్విత మెడ పైభాగంలో కణితి ఏర్పడి తీవ్ర నొప్పితో బాధపడుతుంది. తల్లితండ్రులు ప్రయివేట్ ఆస్పత్రిలో చూపించగా శస్త్రచికిత్స చేయాలని, రూ. 2లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. ఈవిషయాన్ని వారు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఎమ్మెల్యే నిమ్స్ హాస్పిటల్ వైద్యులతో మాట్లాడి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ. 2లక్షల ఎల్‌వోసీ అందజేశారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

కాంట్రాక్టు అధ్యాపకులకు ఎమ్మెల్సీ సంఘీభావం

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ కాంట్రాక్టు అధ్యాపకుల రిలే దీక్షలకు స్టేట్ ఉమెన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్‌పర్సన్, ఎమ్మెల్సీ ఆకుల లలిత శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంట్రాక్టు అధ్యాపకుల న్యాయమైన డిమాండ్లను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళతానని హామీ ఇచ్చారు.

మంత్రి కేటీఆర్‌ను కలిసిన రూరల్ ఎమ్మెల్యే



డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): రాష్ట్ర పురపాలక ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌ను శుక్రవారం టీఎస్ ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మర్యాదపూర్వకంగా కలిశారు. రూరల్ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులపై చర్చించారు.

గడపగడపకు ధర్మసమాజ్ పార్టీ

ధర్పల్లి: మండలంలోని రేకులపల్లి గ్రామంలో ధర్మసమాజ్ పార్టీ (డీఎస్‌పీ) ఆధ్వర్యంలో శుక్రవారం గడపగడపకు ధర్మ సమాజ్ పార్టీ కార్యక్రమం నిర్వహించారు. ముందుగా డీఎస్పీ నాయకులు పార్టీ జెండాను ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రశాంత్ మహారాజ్ మాట్లాడుతూ.. బీసీ, ఎస్సీ, ఎస్టీ ప్రజల పక్షాన నిలబడి హక్కుల కోసం డీఎస్పీ పోరాటం చేస్తుందని అన్నారు. నాయకులు భాస్కర్, కిరణ్, ప్రశాంత్ ,మహిపాల్, గంగాధర్ ,సాయిలు మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

హైమాస్ట్ లైట్ల ఏర్పాటు

ఇందల్వాయి: మండలంలోని తిర్మన్‌పల్లిలో శుక్రవారం హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేశారు. జెడ్పీటీసీ నిధులతో గ్రామంలోని లక్ష్మమ్మ ఆలయం వద్ద బోరుబావి తవ్వించినట్లు జెడ్పీటీసీ సుమన రెడ్డి తెలిపారు.

మౌలిక వసతులు కల్పించాలి

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బంజారా ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించాలని తెరవే జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌లాల్ డిమాండ్ చేశారు. వినాయక్‌నగర్‌లోని సంఘ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. అన్ని తండాల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. రోడ్డు లేని తండాలను గుర్తించి రోడ్లు వేయాలని, తాగునీరు సదుపాయాలు కల్పించాలని కోరారు. సంఘ సభ్యులు శోభ, అనిత, ప్రసన్న కుమారి తదితరులు పాల్గొన్నారు

జీజీహెచ్‌లో రక్తదాన శిబిరం

ఖలీల్‌వాడి: నిజామాబాద్ జనరల్ ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం వరుణ్ మోటార్స్ ఆధ్వర్యంలో చైర్మన్ ప్రభు కిషోర్ జన్మదినాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరం నిర్వహించారు. శిబిరంలో 101 మంది యువకులు రక్తదానం చేశారు. జనరల్ మేనేజర్ రమణగుప్తా, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సుమన్, వరుణ్ మోటార్స్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం మెడికవర్ ఆస్పత్రి సిబ్బంది, విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన కల్పించారు. ఆస్పత్రి వైద్యులు డాక్టర్ ఫణి కృష్ణ మాట్లాడుతూ.. గుండె నొప్పికి సంబంధించి ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సీపీఆర్ ఎలా చేయాలి అనే అంశాలను వివరించారు. ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు

సీపీ సత్యనారాయణకు సన్మానం

సుభాష్‌నగర్: నగరంలోని సీపీ క్యాంపు కార్యాలయంలో సీపీ సత్యనారాయణను శుక్రవారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆయనను సన్మానించారు. గణపతి మండపాల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కమిషనర్‌ను కోరారు. నాయకులు, కార్పొరేటర్లు నాగోళ్ల లక్ష్మీనారాయణ, మాస్టర్ శంకర్, భాస్కర్‌రెడ్డి, హరీష్‌రెడ్డి, పవన్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మోపాల్(నిజామాబాద్‌రూరల్): తమ సమస్యలు పరిష్కరించాలని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో, గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు శుక్రవారం మోపాల్ ఎంపీడీఓ లింగం నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆపరేటర్లు మాట్లాడుతూ.. ఈ–పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు పరిష్కరించకపోతే ఈనెల 26 నుంచి సమ్మెకు వెళ్తామని స్పష్టంచేశారు.

బోనాలతో అంగన్‌వాడీల నిరసన



మోపాల్(నిజామాబాద్‌రూరల్): తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు చేపట్టిన సమ్మె మండలకేంద్రంలో శుక్రవారం కొనసాగింది. ఈసందర్భంగా వారు బోనాలతో నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఇప్పటికైనా స్పందించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు సులోచన, రాజ్యలక్ష్మీ, సువర్ణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్పందించాలి

సిరికొండ: పన్నెండు రోజులుగా సమ్మె చేస్తున్న తమపై ప్రభుత్వం స్పందించి, సమస్యలను పరిష్కరించాలని అంగన్‌వాడీలు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మండలకేంద్రంలో శుక్రవారం సమ్మెలో భాగంగా మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. అంగన్‌వాడీ సిబ్బంది జయంతి, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు కాంగ్రెస్



సిరికొండ: మండలంలోని తాటిపల్లి, జినిగాల, చీమన్‌పల్లి, పందిమడుగు గ్రామాల్లో శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ భూపతిరెడ్డి గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలపై ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌తోనే సంక్షేమ పాలన సాధ్యమన్నారు. మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలకు, మధ్యాహ్న భోజన కార్మికులకు ఆయన సంఘీభావం తెలిపారు. నాయకులు రవి, ఎర్రన్న, సంతోష్, సురేష్‌రెడ్డి, మల్లేష్, భాస్కర్, ప్రసాద్, ప్రవీణ్ రెడ్డి, జనార్దన్ పాల్గొన్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిజామాబాద్‌నాగారం: విద్యుత్ మరమ్మతులు చేపట్టడంతో నగరంలోని డీ–2సెక్షన్(తిలక్‌గార్డెన్) పరిధిలో నేడు కరెంట్ కోత విధిస్తున్నట్లు నగర టౌన్–2 ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు. నగరంలోని దేవిరోడ్ చౌరస్తా, గాంధీచౌక్, నెహ్రూపార్క్, వీక్లీమార్కెట్, పూసలగల్లీ, కసాబ్‌గల్లీలో విద్యుత్‌సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

నిజామాబాద్‌అర్బన్: నగరంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ పొందే విద్యార్థులు దోస్త్ ద్వారా ప్రవేశం పొందేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 21 నుంచి దరఖాస్తులు ప్రారంభమైనట్లు తెలిపారు. బీసీఏలో 10 సీట్లు, బీకాం(బిజినెస్)రెండు, బీకాం(టాక్స్)లో 16, బీఎస్సీ(లైఫ్ సైన్స్)లో 14, బీఎస్సీ (హానర్స్)లో 10, బీఏ తెలుగు మీడియంలో ఒక సీటు ఉన్నాయని, ఆసక్తిగలవారు ఈనెల 24 వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



సుభాష్‌నగర్: ప్రస్తుత ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎంఎస్‌పీ జిల్లా ఇన్‌చార్జి గంధమాల నాగభూషణం మాదిగ డిమాండ్ చేశారు. ఈమేరకు ఎంఎస్‌పీ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ముట్టడించారు. ఈసందర్భంగా నాగభూషణం మాట్లాడుతూ.. 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మద్దతు ఇచ్చిన బీజేపీ ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లో బిల్లును పెట్టి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. ఎంఎస్‌పీ జిల్లా కో ఆర్డినేటర్ దల్ల సురేష్ మాదిగ, సీనియర్ నాయకులు మైలారం బాలు మాట్లాడుతూ.. సామాజిక న్యాయం, సమానత్వం కోసం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులు దళితులందరికీ అందాలంటే ఎస్సీ రిజర్వేషన్లు జరగాల్సిందేనన్నారు. నాయకులు చేపూరి శ్యామ్, యాదాశి రాములు, భూమయ్య, ఆకారం రమేష్, చంటి, అమర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు.. అన్నదానాలు





నడిపల్లి గాంధీనగర్ కాలనీలో గణేశ్ మండపం వద్ద అన్నదానం.. సిరికొండలో..



ధర్పల్లిలో పూజలు చేస్తున్న ఎంపీపీ నల్ల సారిక



నగరంలోని విద్యుత్ సెక్షన్‌లో..

సాక్షి, నెట్‌వర్క్: గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మండపాల్లో కొలువు దీరిన గణపయ్యలకు శుక్రవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. పలు మండపాల వద్ద అన్నదానం చేశారు. నగరంలోని విద్యుత్ డీ సెక్షన్ కార్యాలయంలో అన్నదానం చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ పలు మండపాల వద్ద పూజల్లో పాల్గొన్నారు.



న్యూ హౌసింగ్‌బోర్డు కాలనీలో..



నగరంలో అన్నదానం నిర్వహిస్తున్న ధన్‌పాల్



దుబ్బలో ఇస్రో గణేషుడు



నగరంలోని వినాయక మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

ఎండీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి





ధర్పల్లిలో ఆకులు తింటూ నిరసన తెలుపుతున్న కార్మికులు.. డిచ్‌పల్లిలో తహసీల్దార్‌కు వినతి

డిచ్‌పల్లి/సిరికొండ/ధర్పల్లి: మధ్యాహ్న భోజన(ఎండీఎం) కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకుడు మురళి డిమాండ్ చేశారు. ఈమేరకు మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి శుక్రవారం డిచ్‌పల్లి తహసీల్దార్ రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, కనీస వేతనం నెలకు రూ.26వేలు చెల్లించాలన్నారు. లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతంగా కొనసాగిస్తామని పేర్కొన్నారు. సిరికొండ మండల కేంద్రంలో సమ్మె చేస్తున్న ఎండీఎం కార్మికులకు ఐఎఫ్‌టీయు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ సంఘీభావం తెలిపారు. ధర్పల్లిలో ఎండీఎం కార్మికులు వినూత్న నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులతోపాటు జీతభత్యాలు చెల్లించాలని ఆకులు తింటూ నిరసన వ్యక్తం చేశారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	61,000	వెండి (కిలో)	77,000
22 క్యారెట్స్	56,240		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	160
స్కిన్‌లెస్	240	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	30	50
బెండకాయ	20	40	పచ్చిమిర్చి	30	50
జీరకాయ	20	40	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	17	30
బీర్నీసుకాయ	50	70	గోబిగడ్డ	15	30
కాకరకాయ	25	50	గోబిపువ్వు	25	50
వంకాయ	40	60	బీట్‌రూట్	35	60
పాలకూర	50	70	కరివేపాకు	40	60
మెంతికూర	50	70	చామగడ్డ	40	60
కొత్తిమీర	50	70	గోరుచిక్కుడు	35	50
పుదీనా	50	70	చిక్కుడుకాయ	70	90
క్యాప్సికం	25	50			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1 జవాన్(తెలుగు)- 10.10,1.20,7.30, మార్క్ ఆంటోని(తెలుగు)-4.30

స్క్రీన్-2 సప్త సాగరాలు దాటి(తెలుగు)-10.30, 4.30, 10.30
మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి -1.30 7.30

స్క్రీన్-3 వారెవ్వా జతగాళ్లు (తెలుగు)-10.20
7/జీ బృందావన కాలనీ(తెలుగు)-1.20,7.30
జవాన్(హిందీ)- 4.30
మార్క్ ఆంటోని(తెలుగు)-10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1 జవాన్(హిందీ)- 11.30,3.05,6.40, 10.15

స్క్రీన్-2 7/జీ బృందావనకాలనీ(తెలుగు)-12.30, 10.20
మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి -4.00
మార్క్ ఆంటోని(తెలుగు)-7.10

స్క్రీన్-3 నచ్చినవాడు(తెలుగు)-11.00
మట్టికథ(తెలుగు)-2.00
ది నన్-2(ఇంగ్లీష్)- 4.10
ఖుషి(తెలుగు)- 6.45
మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి(తెలుగు)- 10.10

స్క్రీన్-4 మార్క్ ఆంటోని(తెలుగు)-1.25
అష్టదిగ్బంధనం(తెలుగు)-4.35
చీటర్(తెలుగు)-7.30

దేవి 7/జీ బృందవన్ కాలనీ-11.00,9.00
మార్క్ ఆంటోని(తెలుగు)-2.15,6.15

నటరాజ్ జవాన్(హిందీ)

లలితామహల్ మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి

విజయ్ జవాన్(తెలుగు)

క్లుప్తంగా

బీఈడీ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో నిబంధనలు పాటించని బీఈడీ కళాశాలల పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు సతీష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం తెయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా సతీష్ మాట్లాడుతూ.. బోధన్, ఎడపల్లి, నిజామాబాద్, కామారెడ్డిలోని బీఈడీ కళాశాలల్లో సరైన మౌళిక వసతులు, ల్యాబ్, లైబ్రరీ సౌకర్యాలు లేవన్నారు. విద్యార్థులకు తూతూ మంత్రంగా చదువులు చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయా కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నిబంధనలు పాటించని స్కూల్‌పై..



నిజామాబాద్‌అర్బన్: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న నారాయణ హైస్కూల్‌పై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆయన శుక్రవారం ఎంఈవో రామరావుకు ఫిర్యాదు చేశారు. పాఠశాలపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. నాయకులు పవన్, దేవిక, మనోజ్, లహరి, నికిల్ పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీయడం అభినందనీయం



నిజామాబాద్‌అర్బన్: విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికి ఇన్‌స్పైర్ అండ్ ఇగ్నైట్ సంస్థ ఎంతగానో ప్రోత్సహిస్తుందని జిల్లా ఇంటర్ విద్యాధికారి రఘురాజ్ అన్నారు. నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం సంస్థ అద్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీఐఈవో పాల్గొని, మాట్లాడారు. విద్యార్థుల్లో ఉత్తేజాన్ని, ఆనందాన్ని పెంపొందించడంలో ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రిన్సిపల్ నుసరత్ జహాన్, సంస్థ ప్రతినిధులు పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలి



నిజామాబాద్‌అర్బన్: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శుక్రవారం నగరంలోని ధర్నాచౌక్‌లో నిరసన దీక్ష చేశారు. జిల్లా కార్యదర్శి బోడ అనిల్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరించిందని అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లా అధ్యక్షుడు రాచకొండ విఘ్నేష్, మహేష్, నాగరాజు, దీపిక, విశాల్, ప్రసాద్, వెంకటేష్, సాయికుమార్ ఉన్నారు.

స్వచ్ఛతా హీ సేవాపై అవగాహన



మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగరశివారులోని బోర్గాం(పి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీబీసీ ఎఫ్‌పీవో ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవాపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎఫ్‌పీవో ఆర్‌ఓ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ.. స్వచ్ఛ భారత్ అభియాన్ ప్రజల ఉద్యమంగా మారిందన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. సీబీసీ ఎఫ్‌పీవో ధర్మనాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే నర్సింగ్‌పల్లిలో ఫ్రైడే.. డ్రైడే కార్యక్రమం ద్వారా ఎంపీడీఓ లింగం నాయక్ ప్రజలకు స్వచ్ఛతా హీ సేవాపై అవగాహన కల్పించారు.

విద్యార్థులకు అందని రాగి జావ

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగర శివారులోని బోర్గాం(పి) జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 10 రోజులుగా రాగి జావ ఇవ్వలేదు. పాఠశాలలో రాగి పిండి కాలం చెల్లడంతో నిలిపేశారు. సుమారు వంద ప్యాకెట్లు కాలం చెల్లడంతో మూలన పడేశారు. ఈవిషయమై ఉన్నతాధికారులకు నివేదించిన కొత్త ప్యాకెట్లు ఇంతవరకూ సరఫరా చేయలేదు. దీంతో విద్యార్థులు రాగి జావా పంపిణీ చేయడం లేదు.